REGD. NO. 40 A | విడిప్రతి 0-2-0 | 30-12-55 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 27 ❋ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❋ సంచిక 52

రాజకీయ బాధితుల భూసమస్య ★ ★ ★

'ఇది మన పరువు, ప్రతిష్ఠలతో కూడిన సమస్య'

జనవరిలోగా పరిష్కరించివేయగలమని రివిన్యూమంత్రి హామీ

"ఇది మీ సమస్యగాదు, నా సమస్య. నిరుపేదలైన రాజకీయ బాధితులకు భూములివ్వడం ఇలాటి చిన్న పనిగూడా చేయలేకుండా కాంగ్రెస్ మంత్రిగా వుండడం అనవసరమని భావిస్తున్నాను. ఎలాగైనా యివ్వదలచుకున్నాము. దీనిని అతిత్వరలో పరిష్కరించివేయగలము" అని 29 తేదీ సాయంకాలం నెల్లూరు ట్రావెలర్స్ బంగళాలో జరిగిన కాంగ్రెస్ సేవకుల సమావేశములో, రివిన్యూమంత్రి శ్రీ చంద్రమౌళిగారు వుద్ఘాటించారు.

చంద్రమౌళిగారు దర్శి, పొదిలి, కావలి తాలూకాలలో పర్యటించి, 29 తేది సాయంకాలం 4 గంటలకు నెల్లూరుచేరారు. కాంగ్రెసు సేవకుల సమావేశంలో పాల్గొని, వెంటనే ఆత్మకూరు తాలూకా పర్యటనకు పోయారు.

సమావేశ ప్రారంభంలో జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మన్నేపల్లి హనుమంత రావుగారు రాజకీయబాధితుల భూసమస్యను గూర్చి వివరించారు.

తర్వాత రాజకీయబాధితుల సంఘ కార్యదర్శి శ్రీ ఖాజా మొహిద్దీన్‌గారు ఒక నివేదిక సమర్పిస్తూ, కష్టనష్టాలను వివరించారు. శ్రీ వెన్నెల కంటి రాఘవయ్య, నెల్లూరు వెంకట్రామానాయుడు, పాటూరు సుబ్బరామయ్య, బొమ్మ శేషురెడ్డి ప్రభృతులు రాజకీయ బాధితుల బాధలనువివరించారు. సుంకుపట్టాలుపొందినవారికి వుచితంగాయిచ్చి, నిల్వవున్న వారివద్ద ఖరీదువసూలు చేయడం వుచితంగాదని, పలుకుబడివున్నవారు ముందు మంచి భూములుపొందారని, ప్రస్తుతం పనికిరాని భూములు నిల్వవున్నవని, వాటిని బాగుచేసుకొనుటకు ఎంతో వ్యయపరచవలసి వున్నదని, అది భరిస్తూ తిరుగా మార్కెట్టు ఖరీదు యిచ్చే శక్తిలేదని, 1949 లోనే భూమి స్వాధీనమై యీ నాటివరకు అధికార్ల నిర్లక్ష్యంవల్ల పట్టా పొందలేనివారు ప్రస్తుతం మార్కెట్ ఖరీదు చెల్లించమనడం న్యాయంకాదని, కావున మార్కెట్ రేటు వేయకుండా, ఇన్ని సంవత్సరాలనుండి కాలుతున్న యీసమస్యను చంద్ర

—8 వ పేజీలో



ఆంధ్రభావతరంగాలు

★ విశాలాంధ్ర ప్రకటనకు తేదీగూడా నిర్ణయం

★ ఆంధ్రలో భూదానోద్యమం: వినోబాజీ అసంతృప్తి

★ రాష్ట్రకాంగ్రెస్‌వ్యవహారాలుఅప్పుడేరచ్చకెక్కాయి

విశాలాంధ్ర విషయం కాంగ్రెసు కార్యవర్గం వున్నతాధికారసంఘానికి వదిలివేసింది. వున్నతాధికారసంఘం తెలుగు విశాలాంధ్రనే తీర్మానించినట్లు అనధికార విశ్వసనీయవర్గ వార్త. అయితే ఆ నిర్ణయం ఎందుకు ప్రకటించలేదు అంటే, తక్కిన సమస్యలు పరిష్కారం కానందున వాటితోపాటు దీనిని ప్రకటించవచ్చునని అభిప్రాయపడి నిలిపి వుంచడమే దీనికి కారణం.

ఇది యిట్లావుండగా గవర్నరు శ్రీ పట్టాభి సీతారామయ్యగారు జనవరి 7 తేదీనాటి తెలంగాణా—ఆంధ్ర అనే విభేదం లేని రెండు రాష్ట్రాల సమైక్య ప్రకటన అనేది వెలువడుతుందని హైదరాబాద్‌లోనే ప్రకటించారు. ఎంతో అధికారయుతమైన వర్తమానం కానిదే, గవర్నరంతటి బాధ్యతగలవ్యక్తి యిలా ప్రకటించరుగదా! వున్నతాధికార సంఘ విశాలాంధ్ర నిర్ణయం యథార్థమని పట్టాభిగారి ప్రకటన బలపరుస్తున్నది.

ఇక పట్టాభిగారి ప్రకటనకుగూడా బలం చేకూర్చే ఆధారం కావాలంటే, తెలంగాణా నాయకులు శ్రీ చెన్నారెడ్డి, నరసింగరావు గారల ప్రకటనలు చూస్తే చాలు. అందులో వారు వున్నతాధికార సంఘనిర్ణయాలు 4—10 తేదులమధ్య ప్రకటింపబడతవన్నారు. దీనిని బట్టి పట్టాభిగారు సూచించిన తేదీ సరైనదని మనం పూర్తిగా విశ్వసించవచ్చు. అయితే పాపం! తెలంగాణా నాయకులు యింకా కాంగ్రెసు అగ్రనాయకుల నిర్ణయం తమకు అనుకూలంగా వుండగలదనే భ్రమలోనే వున్నారు. వారు అలావుండడం ఎవరికీ నష్టం లేదులెండి!

వీటినిబట్టి విశాలాంధ్ర ప్రకటన వెలువడే శుభఘడియలు సమీపించాయని, 'లగ్నం నిర్ణయమైనదని మనంభావించవచ్చు. పట్టాభిగారు తెలియచ్చినట్లు, 7 తేది తర్వాత తెలంగాణా త్రయం (రంగారెడ్డి, చెన్నారెడ్డి, నరసింగ రావుగారలు) గూడా మనలో ఒకరే!

★

—8 వ పేజీలో

చందాలు యెగబెట్టే పెద్దలు

?

* * *

రిప్లై కార్డుకుగూడా జవాబు వ్రాయకపోతే నాగరిక ప్రపంచం ఒప్పుకొంటుందా?

కవిరాజ్ యస్. యన్. సేన్‌గారి

కొన్ని ప్రసిద్ధౌషధములు

❶ కస్తూరి కల్ప రసాయనః

ఆగిపోయ్యే గుండెను, పడిపోతుండే నాడిని, ఉద్రేకపరచి హృదయమునకు బలమును చేకూర్చి, భయంకర పరిస్థితులనుండి కాపాడగల శక్తివంతమైన ఔషధము. ఒక సీసా యెప్పుడూ చేతవుంచుకోండి.

❷ అమృతవల్లి కషాయము।

చర్మవ్యాధులవల్లకాని లేక యితర కారణాలవల్లకాని రక్తము చెడిపోయినా, క్షీణించినా శుభ్రపరచి అభివృద్ధి చేయుటకు గొప్ప టానిక్కు.

❸ బృహత్ అమృతవల్లి కషాయము.

విషమువలన నెత్తురు చెడినా, రసమందులవలనగాని లేక ఏ విధమైన కురుపులన్నా విస్తృతవ్యాధులను నిర్మూలించి రక్తమును శుభ్రము చేయుటలో అన్నిటినీ మించినది.

❹ ప్రసూతారిష్ట।

గర్భిణులు, బాలింతలు మున్నగు సున్నితమైన ఆరోగ్యమును కలిగిన స్త్రీలకు బలమును చేకూర్చేందుకు యెన్నో మూలికలతో తయారుచేయబడిన టానిక్కు.

❺ దశమూలారిష్ట।

నరముల పోటికి ఉత్తమ ఔషధము. నరముల బలహీనత, వ్యసనభావము, నిస్సత్తువ, నిరుత్సాహము, మెదడు అలసటను పోగొట్టును.

❻ వాసకారిష్ట।

జలుబును, వానుముజలుబును, ఊపిరితిత్తులకు సంబంధించిన సూక్ష్మమైన అన్ని దెమ్మ వ్యాధులను పోగొట్టును.

కవిరాజ్ యస్. యన్. సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్

18/1 & 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు — కలకత్తా-1

ఆంధ్రకు సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:- సి. ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు—నెల్లూరు.

20 సం॥ లుగా ప్రఖ్యాతి చెందిన
డాక్టర్. డి. అప్పారావుగారి
టాన్సినాల్
TONSINOL CURES INFLAMED & SEPTIC TONSILS & ADENOIDS WITHOUT OPERATION
33,000 లకు పైగా టాన్సిల్సు (గొంతు కండల) ను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా చికిత్సను.
10 దినములకు రు. 9
20 .. రు. ..
పోస్టుఖర్చు వేరు.
అన్ని మందులషాపుల్లో దొరకును.
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్ప నాయకవీధి — మద్రాసు.1

శ్రీ వనదేవి మూలికాఫార్మసీ
చీమకుర్తిపోస్టు — ఒంగోలు తా॥
అజీర్ణభైరవి:- పిల్లల సకల రోగములు రూపుమాపి - బరువు, బలమును, పుష్టి-తుష్టి కలుగజేయును
మకాం: ప్రతి నెల 1, 2 తేదీలు నెల్లూరు.
5, 6 తేదీలు మద్రాసు.
వారకురుపులకు - మశూచికాకు గ్యారంటీ

బొల్లి
మేహవాత, పైత్యవ్యాధులకు -
130 సం॥ ల నుండి గ్రంథము ఉచితం.
టి. వి. రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం (Z. R.) తూర్పుగోదావరిజిల్లా.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
ఈ మందు అమోఘంగాపనిచేస్తుంది. ఆవ్యాధి నుండి విముక్తులనుచేస్తుంది. దిగులుపడ వలదు. వారం మందు రూ. 8—12—0 లు.
బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు కుమారుడు)
నెల్లూరు

బాపట్ల సబ్ కోర్టులో
S. C. 122 of 55 E. P. 260 of 55.

బరుబుల వెంకటేశ్వర్లు (మరణ) వెంకయ్య—వాది
ధారా లక్ష్మీనరసింహరావు వగైరాలు —ప్రతివాదులు.

గుంటూరు డి॥ యింకొల్లు సబ్‌రిజిష్ట్రారులోని వేటపాలెం ప్రతివాదుల తా॥ కట్టుబడి వేలం కావలసిన ఆస్తివివరం:- (1) స 431 కు పట్టా నాం ... డి॥ స 353/2 కు రు 0—2—0 ల శిస్తుగల యు 0—4 ల్లో మిగిలిన 1/3 వంతు యు 0—1⅓ సెంట్లకు హద్దులు: [తూ] బజారు [ద] ధారా హనుమాయమ్మగారి [ప] పుల్లకూర చెంచువగైరాలు [ఉ] ధారా నాగస్వామి. యీ హద్దులలోగా వున్న స్థలమున్నూ ఇందులో కట్టివున్న ఒకదూలం పూరియిల్లు, తలుపులు, దర్వాజాలతో సహా (2) గ్రామకంఠం స్థలమునకు హద్దులు: [తూ] తుమ్మలూరి తిరుపాలరావు 23 అ. [ద] మేకా చిన అంకమ్మ, కోటమ్మ వగైరాలు 21 అ. [ప] బజారు 23 అ. [ఉ] మేకా రామాయ 21 అ. యీ హద్దులలోగావున్న 1 సెంటుస్థలమున్నూ ఇందులోని పూరిల్లున్నూ (3) [తూ] బజారు 26 అ. [ద] పైనం బుజ్జి 26 అ. [ప] ధారా రంగయ్య 26 అ. [ఉ] కోటేటల సుబ్బారావు 26 అ. యీ హద్దులలోగా వున్న 2 సెంట్లు స్థలమున్నూ ఇందులో కట్టివున్న డాబాయిల్లున్నూ దీనికి సంబంధించిన యావత్తు సామానులతోసహా వేలంవాయిదా 13—2—56 తేది.

—పాలపర్తి ఆదిశేషయ్య—వాదివకీలు.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో
S. C. 583/55

మండగిరి చిన్నప్పరెడ్డి ... —వాది.

1. కొండైనారయ్య
2. మల్లెబోయిన సుబ్బయ్య
3. సింహం మల్లయ్య
4. సింహం జంగాలు

—ప్రతివాదులు

యీ నెంబరులోని 2, 4 ప్రతివాదులకు దావా సమనులు సర్వునిమిత్తం తమకోర్టువారు 9—1—56 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు ప్రతివాదులు కోర్టువారి యెదుట నిర్ణయించినదినం హాజరుకావలసి యున్నది. అట్లు హాజరుకానియెడల వారిపై ఏకపక్షముగా డిక్రీచేసి డిక్రీ యివ్వబడునని యిందుమూలముగా తెలుపబడమయినది.

—కె. కోటయ్య, వాదిఅడ్వకేట్.

గూడూరులో మైకానైట్ పరిశ్రమ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిన సహాయం

గూడూరులో మైకానైట్ పరిశ్రమ స్థాపనకున్న అవకాశాలనుగూర్చి, అవసరాన్నిగూర్చి శ్రీ నుగ నరహరిరెడ్డిగారు గత సంచికలో వివరించారు. యీవారం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు యీ పరిశ్రమకు చేయవలసిన సహాయాన్నిగూర్చి, యివ్వవలసినరక్షణలనుగూర్చి, చర్చిస్తున్నారు. మైకానైట్‌లోని నాలుగు రకాల వుత్పత్తి విధానాలనుగూర్చి వ్రాసిన భాగం కేవలం సాంకేతిక విషయం కాబట్టి, దానిని వదలివేస్తున్నాము.

—సం. జ. రై.

ఈ మైకానైట్సు, యూరప్, అమెరికా, కొంతవరకు జపానులోగూడా, భారీయంత్రాలతోగూడిన ఫ్యాక్టరీలలో తయారుచేయబడుచున్నవి. అయితే వీటిని కొంత యంత్రసహాయంతోనూ, కుటీరపరిశ్రమగానూ తయారుచేసే అవకాశం లేకపోలేదు. చక్కగా పనిచేస్తున్న అలాంటి చిన్నఫ్యాక్టరీలు జపానులో ఎన్నోవున్నవి. కాని సెగ్మెంట్ మైకానైటుమాత్రం పెద్దయంత్రాల సహాయం లేకుండా తయారుచేయటం సాధ్యంకాదు. దీనికి ప్రెడిల్ గ్రైండర్‌లాంటి చిన్నయంత్రాలతోబాటు హాట్—ప్లేట్ ప్రెస్సులు, గ్రైండర్లు, బాయిలర్లు మున్నగు పెద్దయంత్ర పరికరాలు అవసరంకాబట్టి, భారీయంత్రాలు లేకుండా దీని వుత్పత్తి అసాధ్యం. కాని తక్కినవాటి విషయంలో (మైకాఫోలియమ్స్, మైకాటేప్స్, ఫ్లెక్సిబుల్ మైకానైట్) కుటీరపరిశ్రమలక్రింద, ప్రెడిల్‌గ్రైండర్, షీట్ కట్టింగ్ మెషిన్, వార్నిష్‌మిక్సర్ మున్నగు చిన్నయంత్రాల సాయంతో తయారుచేసే అవకాశమున్నది. సకలపరికర సమన్వితమైన పరిశోధనశాల—అటు భారీయంత్రాలకుగానీ; యిటు కుటీరపరిశ్రమకుగాని అనివార్యంగా వుండవలసివుంటుంది.

పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం చేయవలసిన సహాయం

క్రొత్తగా పుట్టవలసివస్తున్న యీ పరిశ్రమాభివృద్ధికి, చేయగల, చేయవలసిన సహాయం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల చేతులలో ఎంతో వున్నదనేవిషయం వివాదరహితం. ఈ పరిశ్రమ స్థిరపడేవరకు ప్రభుత్వసహాయం అవసరం.

రాష్ట్రప్రభుత్వం—కేంద్రం సాయంతో — చేయదగిన ముందటి సహాయం, గూడూరులో చక్కని పరిశోధనాలయాన్ని నెలకొల్పడం. ముడిపదార్థాలను, వుత్పత్తియైన పదార్థాలను పరీక్షించుటకు; వస్తువుల అభివృద్ధి, మైకాపరిశ్రమలలోని వ్యర్థమైన పదార్థములను వుపయోగానికి పరిశోధనలు గావించుటకు; మైకాకు సంబంధించి క్రొత్త పరిశ్రమలను కనుగొని, మైకా—మైకా వస్తువుల వినియోగాన్ని మన దేశంలో—విదేశాలలో యితోధికంగా పెంచుటలో మార్గాలనన్వేషించుటకు; మైకా పదార్థాల వుత్పత్తికి, పెద్ద యంత్రాల సహాయం అవసరమైన రంగాలు, పరికరాలు, యీ పరిశ్రమకు అవసరమైన తదితర సహాయాన్ని కుటీరపరిశ్రమలకందించుటకు — యీ పరిశోధనాలయం కృషిచేస్తుంది. ముఖ్యంగా గూడూరులో మైకానైట్ కుసంబంధించి పెలిసే చిన్న కుటీరపరిశ్రమలకు యీ పరిశోధనాలయం (Laboratory) మూలాధారంగా వుంటుంది. దీనిని "ప్రభుత్వ మైకా సాధన మరియు పరిశోధనాలయము, వర్క్‌షాపు" అని పిలవవచ్చు. పైన వివరించిన కార్యక్రమాలను నిర్వహించుటకు యీ పరిశోధనాలయంలో వివిధశాఖలు వుండవచ్చు.

ప్రభుత్వంనుండి ఆశించే రెండవ సహాయం, పైన వుదహరించిన పరిశోధనాలయం చుట్టూ చిన్న - తరహా మైకానైట్ ఫ్యాక్టరీలు నిర్మించుకొనుటకు స్థలాలను యివ్వవలసివుంటుంది. దీని యీ ఫ్యాక్టరీలు అవసరమైన పదు—పైకివ్వన పరిశోధనాలయము, వస్తువుల సహాయాన్ని పొందే అవకాశం ఏర్పడుతుంది. స్థలాలను మంజూరుచేయటం దీర్ఘకాలానికిగాని, లేక న్యాయమైన తక్కువ ధరలకుగాని, ఫ్యాక్టరీసైజునుబట్టి,

శ్రీ నుగ నరహరిరెడ్డి

25 సెంటుదలు ఒక్క ఎకరా వరకు, యివ్వడం.

కావు యీ పారిశ్రామిక కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిన మూడవసాయం — భవనాల నిర్మాణానికి, పరికరాల సమకూర్చుకొనుటకు, నిర్వహణ పెట్టుబడి, సబ్సిడీరూపంలోగాని, దీర్ఘకాలపు అప్పులరూపంగాని ధనసహాయం అందించడం. స్థలముతోపాటు ఆయావాల ... 50 పాళ్ళు, ప్లాంటు పరికర పరిశ్రాలనిమిత్తం నూటికి 75 వంతులు, నిర్వహణావసరమైనదానిలో నూటికి 50 పాళ్ళుయింతగానూ, ప్రభుత్వం యివ్వతగినవిర్ణయించుకొన్న సబ్సిడీని దానికి కలిపి పారిశ్రామిక కేంద్రాలకు యివ్వడం న్యాయం ప్రతిపాదనగా వుంటుంది. దీనికి తోడు ప్రభుత్వపరంగాగాని, లేక ఆపరేటివ్ బ్యాంకులద్వారాగాని, నిల్వవున్న స్టాకువసరమైన అడ్వాన్సు బ్యాంకులను కల్పించవలెను. స్టాకు నిల్వ డబ్బు అడ్వాన్సుగా యిచ్చేట ... లాభం చేకూరే అవకాశం కల్పించ ...

... ప్రభుత్వాన్నుండి ఆశించే నాల్గవ ... — విదేశీపోటీనుండి యీపరిశ్రమకు ... రక్షించడం. ఇండియాలో తయారు ... తయారుచేయటకు వుద్దేశించబడిన వస్తువులను, ఒక నిర్ణీతతేది తర్వాత ... నుండి దిగుమతిచేసుకోకూడదని, ఆ ... నిర్ణయించి, ఆ విషయం మైకావస్తు దిగుమతిదారులకు, వినియోగదారులకు ... ఆదేశించవలెను. ఆ తేదీ తర్వాత ... వులకు దిగుమతి లైసెన్సులు యివ్వబడ ... దా తెలియజేయవలెను. ఇదిగాక, దిగుమతిదారులను, వినియోగదారు ... లెంటనే యిండియాలో మైకానైట్ ... చేయుకోవుచారికిచెప్పి; వారికి దిగుమ ... వలసిన వస్తువులవివరాలు, (సాయం ... బొమ్మలు వారికి (వుత్పత్తిదారులకు) ... వారికుండి (ఉత్పత్తిదార్లు) సరఫరా ... లకు ముందుగానే కంట్రాక్టు కుదుర్చను ... సించి, పలుకుయివ్వవలెను.

—రెండవ ... చేపలో

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోన్ నెం 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును



పోర్చుగీసు ప్రభుత్వ హాస్యాస్పద చర్య! ★ ★ ★

ప్రజలను పీడించేహక్కు కోర్టు కలుగజేయాలట!

- ప్రధాని నెహ్రూ పంచవర్ష ప్రణాళిక ప్రతిపాదన నిరాకరించ తగినదై అనుసరణీయమైనది. వీటివల్ల స్వాధికారాలు తగ్గవు. కేంద్రాధికారానికి భంగమేర్పడదు. దేశ సఖ్యత కాపాడబడుతుంది.
- మన విదేశాంగ విధానం: నెహ్రూ ప్రభుత్వం దేశ ఆర్థికాభివృద్ధి సాధనకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని కుదువపెట్టదు; ఇతర దేశాలతో ఒడంబడికలు కుదుర్చుకోవడంలో దేశగౌరవానికి భంగకరమైన షరతులను అంగీకరించదు.
- మద్రాసు కౌలుదారు బిల్లులో భూముల సారాన్నిబట్టి ఏర్పరచకపోవడం మొదటి లోపం. రెండవపంటలో భూస్వామికి భాగం లేకుండా చేయడం ప్రధానమైన రెండవ లోపం. వీటిని సవరించాలి.
- ప్రణాళికల సక్రమ నిర్వహణకు చిన్న రాష్ట్రాలకంటే పెద్ద రాష్ట్రాలే ఎక్కువ తోడ్పడుతాయి. ఆర్థిక విధానాల సమన్వయానికి, మైనారిటీ ప్రజల హక్కుల రక్షణకు పెద్ద రాష్ట్రాలే శ్రేయస్కరం.

ఈవారంలో మనదేశం

పంచమండలాలు

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యపై పార్లమెంటు ఉభయసభలలో శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగాలు అత్యంత ప్రాముఖ్యమైనవి. ఇవి కేవలం ప్రధాని అంతరంగాలను వెల్లడించేవి మాత్రమే కావు, ప్రజలకు కర్తవ్యాన్ని బోధిస్తున్నాయి కూడా. భిన్నభాషలుగల రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని వివిధరాష్ట్రాలమధ్య సఖ్యతను, సామరస్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించగా, భాషారాష్ట్రవాదులు సంకుచిత రాజకీయనాయకుల నేతృత్వంలో [illegible] విషయాలలో స్వార్థపూరితమైన వివాదాలు పెంచుకొని, ఉన్న సఖ్యతా సామరస్యాలకు విఘాతం కలుగజేస్తున్నారు. శాసనసభలలోను, బయటా ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఆందోళన మరింత తీవ్రంగా పెరిగి, పరిస్థితులు చాలా తీవ్రంగా వికటించేటట్లు కనిపిస్తున్నది. ఇలాగ యీ పరిణామాన్ని నివారించడానికి గాను, ప్రధాని నెహ్రూ దేశాన్ని పంచమండలాలుగా విభజించి, ప్రాంతీయ సలహామండలులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తర భారతదేశం, పశ్చిమమండలం - గుజరాత్, మహారాష్ట్ర, బొంబాయినగరం; తూర్పుమండలం - బీహారు, పశ్చిమబెంగాలు, ఒరిస్సా, అస్సాము, మణిపూరు, త్రిపురా; దక్షిణ మండలం - కేరళ, మద్రాసు, కర్ణాటక, ఆంధ్ర; కేంద్రమండలం - మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్; ఉత్తరమండలం - రాజస్థాన్, పంజాబు, హిమాచల, కాశ్మీర్ గా ఐదు మండలాలుగా విభజించబడాలని పరిశీలనల భావన. ఈ పథకంవల్ల రాష్ట్రాల అధికారాలు తగ్గిపోవడం జరగదు. కేంద్ర ప్రభుత్వాధికారానికికూడ ఏమాత్రం భంగం కలుగదు. రాష్ట్రాలమధ్య సామరస్యం, సఖ్యత పెంపొందింపబడుటకు నెహ్రూపథకం తోడ్పడగలదు. నిజంగా యీ పథకాన్ని గురించి విచారించవలసినదేమీ లేదు. ఈ పథకం అన్ని ప్రాంతాలఆమోదాన్ని పొందడం సూచకం. కాంగ్రెసు కార్యవర్గం దీనిని ఆమోదించిందని చెప్పాలి. కాని కొన్ని రాష్ట్ర గవర్నర్ల పదవులను, రాష్ట్ర హైకోర్టులను రద్దుచేసి వాటిస్థానే మండలాలకు మండల వ్యవస్థలు ఏర్పాటు చేయాలనడం సమంజసం కాదు. నెహ్రూ పథకం ప్రతిపాదన నిరాకరించతగినదై అనుసరణీయమైనది.

• • •

మన విదేశాంగవిధానం

లోకసభ సమావేశంలో, ప్రధాన మంత్రి భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో మార్పులేదని స్పష్టంచేశారు. సోవియట్ నాయకుల భారతదేశపర్యటనానంతరం, భారతవిదేశాంగ విధానంయొక్క స్వాతంత్ర్య ప్రతిపత్తి కొంత తగ్గిందనే భావం ఇంటా బయటా కొందరిలో ఏర్పడింది. మాస్కో నిమానాశ్రయంలో క్రుశ్చేవ్, బుల్గానిన్‌లు భారతదేశాన్ని తమ మిత్రదేశంగా, తమ కూటమిలో భాగంగా భావించి మాట్లాడిన ధోరణిని పరిశీలించినవారికి అలాంటి అనుమానాలు కలగడం సహజం. కాని, "భారతదేశం, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో తన స్వతంత్ర విధానాన్ని అనుసరించుతోంది. మనతో స్నేహంగావున్న ప్రతివారితో మనం స్నేహం నెరపుతాము. మనతో స్నేహంగా వుండదలచుకోనివారితోకూడా స్నేహంగావుంటాము. ఏదేశంతోనూ శత్రుత్వాన్ని మనం కోరము" అని శ్రీ నెహ్రూ మన స్వతంత్ర, తాటస్థ్య విదేశాంగ విధానాన్ని మరొకసారి స్పష్టంచేయడం, అమెరికాలో జరుగుతున్న అసత్యప్రచారందృష్ట్యా, అత్యంతావశ్యకమైన విషయం. ఏ రాజకీయ కూటములతో చేరక, వాటి రాజకీయాలకు దూరంగావుండడం అవసరం. లేక ఆయా కూటములతో చేరి వ్యవహరిస్తే భారతవిదేశాంగ విధానం స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోవలసి వస్తుంది. రష్యాతో స్నేహం పెంపొందించుకుంటూగూడా, పోర్చుగీసు రాష్ట్ర విషయంలో రష్యావారి షరతులు అంగీకారంగాలేనందున వారి సహాయాన్ని నిరాకరించడంగాని, బ్రిటిష్ పత్రికలు అమిత్రత్వవైఖరి ప్రదర్శించినా, అణుశక్తి వినియోగపరిశోధనలగురించి బ్రిటిష్ ప్రభుత్వంతో ఒడంబడిక కుదుర్చుకోవడంలో గాని, నెహ్రూప్రభుత్వం ఆర్థికాభివృద్ధి సాధనకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని కుదువపెట్టదని, ఇతరదేశాలతో ఒడంబడికలు కుదుర్చుకోవడంలో దేశగౌరవానికి భంగం కలిగించే షరతులను అంగీకరించబోదని స్పష్టమవుతున్నది. అలాంటప్పుడు నెహ్రూ ప్రభుత్వ విదేశాంగవైఖరిపట్ల కలతలకు ఆస్కారం వుండవలసిన అవసరంలేదు.

• • •

మద్రాసు కౌలుదార్ల శాసనం

కౌలుదార్లను భూములనుండి భూస్వాములు వారి యిష్టప్రకారం తొలగించడానికి వీలు లేకుండా మద్రాసుప్రభుత్వం ఇదివరకే శాసనంచేసింది. యిప్పుడు మొత్తం పంటలో నూటికి 40 వంతులు భూస్వామికి కౌలుదారు చెల్లించాలని నిర్ణయిస్తూ, భూస్వామి కౌలుదారు సంబంధాలను నిర్దేశిస్తూ మద్రాసుప్రభుత్వం కొత్తబిల్లును తీసుకురావడం ముదావహమైనవిషయం. కాని 40 వంతులు కౌలురేటును మూకుమ్మడిగా నిర్ణయించడం, భూమిసారాన్ని, భూములలో మేలు కీడు తారతమ్యాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరం. మంచి సాగు వసతులుగల సారవంతమైన మాగాణిభూములకు ఒక కౌలురేటు, కీడరకంభూములకు మరొక కౌలురేటు నిర్ణయించాలని సుబ్రహ్మణ్యం కమిటీచేసిన సూచనను మద్రాసుప్రభుత్వం త్రోసివేయడం ఆశ్చర్యకరంగావుంది. ఈ బిల్లులోని మరొక పెద్దలోపం - యింతవరకు పూర్వం ఒకేపంట పండిస్తూవచ్చి, యిప్పుడు కౌలుదారు రెండవపంటను పండిస్తే ఆ పంటలో భూస్వామికి వాటాలేకుండాచేయడం. ఇది కేవలం అన్యాయం. కౌలుదారు రెండవ పంటకు నీటితీరువకిస్తు చెల్లిస్తే చాలునని ప్రభు

—తరువాయి 7 పేజీలో

వార్తలు

ఖద్దరు వేసుకున్న వ్యక్తికే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఆటోగ్రాఫ్ (సంతకం) యిస్తారట. మిల్లుగుడ్డలు వేసుకున్న వ్యక్తికి సంతకం నిరాకరిస్తూ, విజయవాడలో శ్రీ ఢేబర్ యీ విషయం బయట పెట్టారు.

* * *

దస్తావేజులలో వ్యక్తుల కులాలు, శాఖలు వుదహరించవవసరం లేదని నిర్దేశించే బిల్లునుపంట పార్లమెంటుఆమోదించింది. అంటే పాకనాడు కాపుఅని, కమ్మఅని, వెలమని వుదహరించనవసరం లేదన్నమాట!

* * *

బొంబాయిని ఏరాష్ట్రంలోనూ చేర్చకుండా, భారతప్రభుత్వ కేంద్రాల రాజధానిగా వుంచవచ్చునని 'హరిజన్' పత్రిక

—తరువాయి 7 పేజీలో

నూతన వత్సర ఆరంభదినమున
రమణీయత్వమునకు నవత్వము.

జపాన్ ఫ్లాక్ ప్రింటెడ్
జపాన్ లినెన్ ప్రింటు
జపాన్ అబూదయ ప్రింటు
కోకో కోలా సిల్కు

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు.

To Our Customers & Patrons

Happy New Year

With the best of good
Wishes for health & happiness
in the

New Year

VENKATRAMA & Co.,

Publishers & Book Sellers

TRUNK ROAD — NELLORE

మంచి జాతులకోళ్లు

రోగహారకము, వ్హైట్ లెగ్‌హార్న్, ఎర్రటొంకలు ఆస్ట్రలార్ప్స్ (నల్ల కొంకలు). ప్లిమత్ రాక్స్ (పచ్చరంగుకొంకలు) మొదలైన జాతులకోళ్లు, సిద్ధము. పిల్లలు వెలలకు లభించును.

Ch. హనుమంతరావు.

నవలాకుతోటలు — నెల్లూరు.

కావలి డి. ము. కోర్టులో

E. P. No. 270/55. O. S. No. 25/49

పావులూరు యానాది రెడ్డి, సాకీను రాజ వోలు, ఆత్మకూరుతాలూకా —వాది.

షేక్ మహమ్మద్ ఖాజా మొహిద్దీన్ సాహెబు, తండ్రి నశీర్ మహమద్ సాహెబు, సాకీను మల్లంవెంబడి అగ్రహారం, క్రిష్ణంపాడుపోస్టు, గూడూరుతా॥ —ప్రతివాది.

ప్రతివాదికి యాలం నోటీసు.

ప్రతివాది తాలూకు జప్తీఅయిన ఆస్తిని యాలం వేయు విషయమై ప్రతివాదికి యాలంనోటీసు నిమిత్తం 10–1–56 తేదికి వాయిదాయున్నది. ప్రతివాదికి యేదైనా ఆక్షేపణయున్నయెడల పైవాయిదావాడు కోర్టును హాజరై తెలుపుకోవలెను.

—సి. రాఘవయ్య, వాది అడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

S. C. No 658 of 1955

దేమ సుబ్బయ్య —వాది.

బోగిరెడ్డి పుల్లారెడ్డి —ప్రతివాది.

ప్రతివాదికి తెలియజేయడము ఏమనగా: యీ నెంబరున వాది ప్రతివాది పైన ప్రోనోటుబాపు రూ135–14–0లకుదావా చేసియున్నాడు. వాయిదా 9–1–56 తేది అయియున్నది గనుక నిరుగలఆక్షేపణలను వాయిదాలోగా హాజరై తెలుపుకోనవలెను.

—గొంట్లా సత్యనారాయణ, వాది అడ్వకేటు,

జమీన్ రైతు

30—12—55 తేది శుక్రవారం

శ్రీ మన్మథ మార్గశిర బహుళ పాడ్యమి

మన చిత్రాలు

సామాన్య ప్రజలపై చలన చిత్రాల ప్రభావం సామాన్యమైనదిగాదు. అందువల్లనే సంఘాన్ని తీర్చిదిద్దడంలో, విజ్ఞాన ప్రచారంలో, వినోదాన్నికూర్చడంలో ఎంతో సేవజేసే అవకాశమున్నది. వాటి విలువ ప్రపంచంఏనాడో గుర్తించింది. రష్యా మున్నగు దేశాలు స్వాతంత్ర్యానంతరం దేశ అభివృద్ధికార్యాలలో చిత్రాలను ఒక ప్రధాన సాధనంగా వుపయోగించుకున్నారు.

మనదేశంలో నిన్న మొన్నటివరకు- కొంత వరకు నేడుగూడా- చిత్రాలు కేవలం ఏదోఒక విధమైన వినోదము, ఆకర్షణ కలుగజేయడంద్వారా ధనార్జనే ఆశయంగా నిర్మాణం గావించబడుతున్నవి. స్వాతంత్ర్యానికి ముందు ఎలాగున్నా, స్వేచ్ఛానంతరమైనా ఆధోరణి మారవలసివుండెను. కాని దురదృష్టవశాత్తు మన నిర్మాతలు ఆబాధ్యతలను గుర్తించలేదు. విజ్ఞాన దాయకము, ప్రబోధాత్మకము ఐన చిత్రాలను నిర్మించకపోతే పోయారు, ప్రజలలో నీచాభిరుచులను రెచ్చగొట్టేవిగా, ప్రజలను పెడత్రోవపట్టించునవిగా మన చిత్రాలు వుంటుండినవి. వీటివల్ల ప్రజలకు వుపకారము ఏమాత్రం లేకపోగా, అపకారంమాత్రం తీవ్రంగా జరుగుతుండినది. అందువల్లనే దేశమంతట తీవ్రమైన అసంతృప్తి కలగడం, ప్రధాని నెహ్రూ- రాజాజీలాంటివారు వాటిని విమర్శించడం, ఢిల్లీ మహిళలు ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్లి చిత్రాలను నిరసించడం జరిగింది.

కాని యిటీవల చిత్రపరిశ్రమలో గణనీయమైన మార్పువచ్చింది. విజ్ఞాన దాయకమైన, నీతిబోధకమైన, దేశపునర్నిర్మాణానికి దోహదకారియైన చిత్రాల నిర్మాణం జరుగుతున్నది. చారిత్రక కథలు, సాంఘిక సమస్యలతో వుత్తమచిత్రాల నిర్మాణం గూడా జరుగుతున్నది. ఇది ఎంతో శుభ సూచకం. కాని పిల్లలకు సంబంధించిన చిత్రాలు చెప్పుకోతగినంతగా నిర్మాణం కావడంలేదు. ఈవిషయంలో ఎక్కువ కృషి జరుగవలసివుంది.

చిత్రాలలో వున్నతస్థాయిని ప్రోత్సహించుటకు ప్రభుత్వం వుత్తమ చిత్రాలకు బహుమతులిచ్చే సత్సాంప్రదాయాన్ని గతసంవత్సరం ప్రవేశపెట్టింది. ఈ సంవత్సరం దానిని విస్తరింపజేసింది. మొన్ననే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ వుత్తమ చిత్రాలకు సువర్ణపతకాలను బహూకరించి, చిత్రాల వున్నతి అంతస్తును కాపాడమని సలహాయిచ్చారు.

ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వాసన్ చెలియిచ్చినట్లు, ప్రభుత్వంగూడా కేవలం పన్ను పెంచుటనే దృష్టిలోగాక, ఆర్థికంగా నిర్మాతలను సహాయపడి, వుత్తమ చిత్రాలు నిర్మాణమయ్యేదానికి ప్రోత్సాహమివ్వవలసివుంది. ప్రభుత్వము, చిత్రనిర్మాతలు పరస్పరం సహకరించుకుంటే, ప్రజలకు- దేశానికి మహోన్నత సేవ చేయగల వుత్తమచిత్రాలు నిర్మాణం కాగలవు. ——

నెలరోజులుగా ఆక్సిజన్ లేదట

నెల్లూరు పెద్ద ఆసుపత్రిలో నెలరోజులుగా ప్రాణవాయువు (ఆక్సిజన్) లేదట. నేటి ఆధునిక యుగంలో ప్రపంచంమీద మరెక్కడా యీవిచిత్రవార్త మీరు విని యుండరు – కోరుకున్న వాయువులుగల యీ నెల్లూర్లో దప్ప.

వకీలు కనుపర్తి శంకరంగారి ధర్మపత్ని గారికి అకస్మాత్తుగా జబ్బు చేసిందట. పెద్దాసుపత్రికి పరుగెత్తుకొంటూ వెళ్లితే ఆక్సిజన్ నెలరోజులుగా లేదని చేతులు వెల్లికల వేశారట. ఇది యేమాత్రం ఓర్పు కోతగిన విషయంగాదు. మాశాసనసభ్యులు యేమంటారో?

అసలు ఆసుపత్రుల విషయాలనుగాని, డాక్టర్ల మంచిచెడ్డలను గూర్చిగాని పత్రికలలో విమర్శించరాదన్నారట మా పెద్ద డాక్టరుగారు. ప్రజాస్వామ్యమంటేఏమిటో? పబ్లిక్ సర్వెంట్సు అంటే యేమిటో? అర్థం తెలుసుకొని, తాత్పర్యం వూహించినవారెవరూ యీ విధంగా మాట్లాడరు. ప్రజలే యజమానులని, ఆసుపత్రులకుగాని–డాక్టర్లకుగాని అసలు ప్రభుత్వం నడవడానికే డబ్బుయిచ్చేది ప్రజలని యింకెటువైనా తెలుసుకుంటే, ప్రజలుగాని-ప్రజలవాణిగా నడిచే పత్రికలుగాని- విమర్శింపరాదనే మాట వారు అనేవుండరు.

పరిపాలనా యంత్రాన్ని నడిపే ప్రధానులను, అధ్యక్షులనే యే కుక్కగానో, నక్కగానో వ్యంగ్య చిత్రాలు వేసి వికటాలలో సైతం నిశితంగా విమర్శిస్తున్న పుడు, కోటకిస్కూ పరిపాలనాయంత్రంలో

ఒక మాసంనుండి పెద్దాసుపత్రిలో ఆక్సిజన్ లేదా?

★ నెల్లూరు ...

ఒక చిన్న సీటు డాక్టర్లనుగూర్చి విమర్శింపరాదనడానికి అర్థం అసాల. విమర్శలు హద్దుకాలు కానప్పుడు ఆక్షేపణీయమే, పక్షపాతంక మైనప్పుడు విమర్శించకపోతే ప్రజలపట్ల నొప్పి నేరమే జొలుంది.

లోక్ సభలోని, శాసనసభల్లోగాని, ప్రతిపక్ష సభ్యు ప్రభుత్వాన్ని యెంత నిశితంగా విమర్శలో కొంచెం చూడండి! సజ్జను డెప్పుడున్నగూర్చిన విమర్శకు రుచుండుజూస్తా యే ప్రై హా ... వుంటే అర్థం జరిద్దకొన్నట్లు సవరించుకోవడానికి.

మిస్టర్ ... హేమచందర్ గారూ! తమరూ స్పోర్టింగ్ స్పిరిట్‌తో అవిధముగా సద్విమర్శను కాంక్షిస్తారనుకొంటాము. మీకుండే మంచితన మేదో? చెడ్డతనమేదో మాకు బాగా తెలుసు. మంచితనానికి నమస్కరిస్తాం. చెడ్డతనముంటే ... విమర్శిస్తాం, వీటికెంటి తారతమ్య గమనించమనీ, పొరపాట్లుంటే ... సరిదిద్దమని వినయ ... ంగా కోర్తాం.

ఇరహారుపేట ... కోణం

పోతులూరు ... పూర్ణాహుతైపోయిరు, ఇంముకూరు ... దమందు ఎండో మెం ... యెంతపక్ష కేసరా విశ్వదాభిశనరరాను!

మంత్రి జీవరెడ్డి రాక

నీటిదారు వి రెడ్డి మంత్రిగారు 6–1–56 గ్రసి వెంకటగిరి తాలూకాలో నొక్కె కలవరిస్తుండిన కోట వాక్చి కా ... శంఖుస్థాపన చేస్తారని; వెంకట ... గ్రామానికి పట్టుగొమ్మగా వుండిన ... శాపరం చెంచురెడ్డిగారి స్వగ్రామమ ... పూరులో ఆసుపత్రిభవన ప్రారంభ ... జరుపుతారనీ; స్వాతంత్ర్యోద్యమ ... , జమీన్ రైతోద్యమం

కాటూరు ... ట్ వ్యా ...

లోగ ని ... ముదుగరావంత అనన్య సేవచేసిన ... రావు సోదరుల పవిత్ర త్యాగాని ... మైన వెంకటగిరికోటలో కోటకి ... రాజాగారి అధ్యక్షత్వాన విమ్యక్తి ... మహోత్సవం జరుపు తారనీ—

7–1 ... నూరు ప్రాంతం దర్శించి ... రైతులు ... చే సన్మానముఖికి పరాక ... ఆనక్ట ... విషయాన్ని పరిశీలిస్తా ... రర తెలు ...

... కటస్వామి రెడ్డిని అధ్యక్ష ... ఇంది ...

రెబా ... నండరామరెడ్డి సంఘం

... శీలాల కోదండరామి

రెడ్డిగారి ... దేశంఖ్యా ... కొనుటకు ... చేసవల్ ... కాని అ ... కేసాద్రి ... తక్కువ ... సరం తిరు ... నెల్లూరు ...

క ... శ్రావ ...

శ్రీ మా ...

(గు ... 20 సి ... టకు ... నేడు ...

శ్రీ ...

(... పై ... పూర్వక ... నల ... వంట, ... కూగా ని ... బ్లాకు ... పితివిగా ... 29.12 ...

లో యేర్ప ... మెంబరు ... గారు నెల ...

నెల్లూ ...

బూరా ... కాటకమా ... పి. యస్. ... యార్క ... అంకెలు 40 ... కట్టి జూదం ... రావలసిన ...

ముత్తు నిరాక ... బూరా రా ... రిపోర్టు చేస ... సల్ యిత్సా ... రమణారెడ్డిగ ... గం. కు మ ... కేం దార్లి ... టిక్కెట్టుంగల ... యింట్లో దాక ... నుకొని, ముత్తు ... 406 పెద్ద క్రి ... కోర్టులో ... పదలిప్పెలడు ... పర్యాప్తులో ... నెల్లూరులో ... లలో పి. ...

పిల్లల లివరు, స్ప్లీన్ వ్యాధులకు

జమ్మివారి 'లివర్ క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యానికి, లాభానికి, ఈ దిగువకనుపరచిన ప్రదేశాలలో ప్రతిమాసం నిర్ణీత తేదీలలో, సలహాలుపొందుటకుమా డాక్టరుఅందుబాటులోవుండును.

గమనిక:— ప్రతిప్రదేశములో సలహా పొందదగు గంటలు. ఉదయం 9 నుండి 11 వరకు సాయంకాలం 3 నుండి 5 వరకు

ప్రదేశము	తేది	అడ్రసు
నెల్లూరు	6 తేది (సా॥)	సి. ఆర్. గోపాల్ బ్రిదర్సు మందుల షాపు, ట్రింకురోడ్డు.
సికింద్రాబాద్	8 ,, (ఉ॥)	డి. జె. పరీఖ్ & కంపెనీ., మందుల షాపు, జుమ్మామసీదు.
హైదరాబాద్	9 ,, (ఉ॥)	డి. జె. పరీఖ్ & కంపెనీ., మందుల షాపు, రెసిడెన్సీరోడ్డు.
కొత్తగూడెం	10 ,, (సా॥)	ఎరేంద్రుల శంకరయ్య & సన్స్. స్టేషన్‌రోడ్డు.
ఖమ్మంమెట్టు	11 ,, (ఉ॥)	కామేటి కాలయ్య & సన్స్ సత్రం, ఖాళీపూర్.
తెనాలి	12 ,, (ఉ॥)	కన్యకాపరమేశ్వరి సత్రం.
గుంటూరు	14 ,, (ఉ॥)	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16 ,, (ఉ॥)	ఆనంద ఫార్మసీ, మందులంగడి, మెయిన్ రోడ్డు.
రాజమండ్రి	19 ,, (ఉ॥)	ఈశ్వరదాస్ & కంపెనీ, మెయిన్ రోడ్డు

జమ్మి వెంకటరమణయ్య & సన్స్,

తాడంకివారివీధి, (లీలామహల్ సమీపం) గవర్నరుపేట, విజయవాడ.

ఒరుగంటివారివీధి, విజయనగరం.

షా, పల్లెమిట్ట గనుల లీజు కృష్ణామైనింగు కంపెనీకే

షా, పల్లెమిట్ట మైకా గనుల లీజుకు దరఖాస్తు పెట్టుకున్నవారిలో కృష్ణామైనింగు కంపెనీకి లీజుయివ్వదగునని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసుచేసివుండినదని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వంగూడా రాష్ట్ర ప్రభుత్వ సూచనను ఆమోదిస్తూ అవిధంగా కృష్ణామైనింగు కంపెనీకి లీజుయివ్వవలసిందిగా కర్నూలుకు తెలిపిందని మాకు ఢిల్లీనుండి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అంటే మరొక 20 సంవత్సరాలపాటు 'షా', పల్లెమిట్ట గనులు సమర్థులు, కూలీలపట్ల వుదారంగా వ్యవహరిస్తుండిన గోగినేనివారి ఆధ్వర్యాన నడుస్తవన్నమాట. 31 తేదిలోపలే లీజు వుత్తర్వులుచేరవచ్చునని. పని నిలబడదని, కూలీలు బాధపడవలసిన అవసరముండదని మనం భావించవచ్చు.

సంగీత దర్శకుడు అద్దేపల్లి రామారావుగారి అస్తమయం

సంగీత దర్శకుడు శ్రీ అద్దేపల్లి రామారావుగారు గత 24 తేది ఉదయం అకస్మాత్తుగా మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాము. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు ఆడపిల్లలు వున్నారు. వీరు నారాయణ్ అండ్ కంపెనీలో పర్మనెంటు



మ్యూజిక్ డైరెక్టర్ గా వుండి, లాయ్ పుళ్ళిమ్, అల్లుడుచేసిన అల్లరి, కిణవర్ కలేక్ కండుకైవమ్ ఇత్యాది తమిళ చిత్రాలలో సంగీత దర్శకుడుగా వుండి తమిళ నాడులో మన్ననలుపొందారు. వాహినీ పిక్చర్సులో చాలకాలంగా పని చేస్తున్నారు. గుణసుందరి, పెద్దమనుష్యులకు సంగీత దర్శకత్వం వహించారు. రాజేశ్వరరావుతో కలసి మల్లీశ్వరి, ప్రియురాలు చిత్రాలలో పనిచేశారు. నాగయ్యగారి 'నాయిల్లు' చిత్రంలో సహాయ సంగీత దర్శకుడుగా వున్నారు. ప్రస్తుతం భానుమతి నిర్మిస్తున్న చింతామణి, నారాయణ కంపెనీవారు నిర్మిస్తున్న చిత్రంలోను, వాహినీవారి లవకుశలోను పని చేస్తూ అకస్మాత్తుగా మరణించారు. వీరి కుటుంబ ఆప్తబంధుమిత్రవర్గానికి మా సంతాపం తెలుపుచున్నాము. రామారావుగారికి ఆత్మశాంతి కలుగుగాక.

న్యాయవాది శంకరంగారి ధర్మపత్ని అస్తమయం

నెల్లూరు న్యాయవాది కనుపర్తి శంకరంగారి ధర్మపత్నియున్నూ, స్వర్గీయ ఆముచర్ల సుబ్బకృష్ణారావుగారి సోదరియున్నూ అయిన శేషమ్మగారు నెమోనియాజ్వరంతో యీదినం స్వగృహంలో చనిపోయిందని తెలుపుటకు విచారిస్తున్నాము.

శంకరంగారికి, వారిసోదరుడు కె. యల్. నారాయణరావుగారికి, వారి ఆప్తబంధుమిత్రవర్గానికి మా సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

ఆంధ్రభావతరంగాలు

[1 పేజీ తరువు]

ఆంధ్రలో శివభూదానయాత్ర ఫలం కాలేదనే అభిప్రాయం ఆచార్య వినోబాజీకి ఏర్పడినట్లు తోస్తుంది. దనికి కారణం నిస్వార్థులైన సేవకులు లోపించడం, ఆంధ్రలోని కాంగ్రెసువాదులు పదవీ రాజకీయాలకే ప్రాముఖ్యమివ్వడం కారణాలని వారి అభిప్రాయం. ఆ మహర్షికి ఆంధ్రులమీద యిలాంటి అభిప్రాయం కలగడం,—కాదు—అభిప్రాయం కలిగేటట్లు మన వ్యవహారాలుండడం అందరూ తలవంచుకోవలసిన విషయం.

ముమ్ముందైనా జిల్లా కాంగ్రెసు సంఘాలు యీ విషయంలో అప్రమత్తతతో వ్యవహరించి, వినోబాజీ సంచారానికి, భూదానోద్యమానికి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి ముందుగనే ప్రచారము, నిర్మాణాత్మక కృషి సాగించి ఆంధ్రరాష్ట్రం అపఖ్యాతిపాలుగాకుండా చూడవలసి వుంటుంది.

★

ఆంధ్ర కాంగ్రెసువాదులలోని విభేదాలు అప్పుడే రచ్చకెక్కుతున్నవి. మాజీ లోక్ పార్టీవారిమీద బ్రహ్మానందరెడ్డి గారు ముందు పిర్యాదులు, అపవాదులు ప్రారంభించారు. సభ్యత్వఫారాల పంపకంలో, తాలూకా కాంగ్రెసు సంఘాల ఎన్నికలలో గుంటూరుజిల్లాలో గొడవలు జరిగాయి. దీనితో మొన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ విజయవాడ వచ్చి వున్నప్పుడు, ఒక వర్గంవారు యీ సాధకబాధకాలన్నిటిని నివేదించుకోడం జరిగింది. ఢేబర్ గారికంటే, కార్యదర్శి శ్రీమన్నారాయణ్ గారు వీటిని వ్యవస్థగా విన్నట్లుంది. దీని పర్యవసానంగా సభ్యత్వ పంపకానికి ప్రత్యేక ఏర్పాటు జరిగింది.

సెలెక్టుకమిటీ

పై కమిటీవారు జనవరి 6, 7 తేదులలో బెజవాడలోను; 8, 9 తేదులలో తిరుపతిలోను సమావేశమౌతారట. తిరిగి వారు 16 తేదినుండి 20 తేదివరకు కర్నూలులోగూడా సెలెక్టుకమిటీ నివేదిక తుదిరూపాన్ని సవరిస్తారట.

ఈసంచికలోనే వేరొకచోట తిరుపతి 6 తేది అని, బెజవాడ 8 తేది అని ప్రకటించబడింది. అది సరిగాదు. పాఠకులు దీనిని గమనించవలెను.

కమ్యూనిస్టుపార్టీకి శ్రీ రమణయ్య రాజీనామా?

జిల్లానాయకత్వం పైన తీవ్రమైన ఆరోపణలు

ఇటీవల జిల్లాలో కమ్యూనిస్టు నాయకులలో ఒకరైన కామ్రేడ్ రమణయ్య గారిపై క్రమశిక్షణచర్యక్రింద పార్టీ నుండి ఒక ఏడాదిపాటు సస్పెండు చేయబడ్డాడట. రమణయ్యపై బడిన క్రమశిక్షణచర్య జిల్లా పార్టీలో తుఫాను రేపింది.

ఈనెల 24 నుండి 29 జిల్లాలో జరిగిన ఐదవ కమూసభలో గంగా రమణయ్య వ్యవహారం చర్చించింది. డెలిగేట్లకోటా జిల్లాయుండగా, ప్రముఖ వ్యక్తులు సౌహార్ద ప్రతినిధులకిచ్చే బాడ్జి యివ్వబడడం, మహాసభలో కొందరకు ఆశ్చర్యాన్ని కలిగించింది. రమణయ్య డెలిగేట్ గా రాలేదని ప్రశ్నించగా, జిల్లా నాయకులు ఆయనను డెలిగేట్ గా ఎన్నుకోలేదని, కార్యవర్గసభ్యుడుగా ఎన్నుకోలేదని, కారణం తెలియజేయలేదని.

ఆ సందర్భాన్ని పురస్కరించుకొని, కామ్రేడ్ గంగా రమణయ్య జిల్లాలో ప్రజలనుండి వసూలుచేసిన రూపాయలకు జమాఖర్చులు లేకపోవడం, 2. యెలక్షనులో పార్టీ చేసిన తప్పులు, 3. సోమశిల ప్రాజెక్టును మొదట వ్యతిరేకించి, యిప్పుడు కావాలనడం, 4. బసవారెడ్డి శంకరయ్య, కాలేషా తదితరులపై తాను యిచ్చిన ఆరోపణల నివేదికను పార్టీ మహాసభ చర్చించాలని పట్టుబట్టగా, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు లేచి, పార్టీని విధ్వంసం చేయడానికి రమణయ్య కుట్రపన్నుతున్నాడని, దానిని చర్చించడానికి వీల్లేదని చెప్పగా, వెంటనే శ్రీ గంగా రమణయ్య కమ్యూనిస్టు పార్టీకి రాజీనామాగోకి బయటకు వచ్చేశాడనీ, తదుపరి నాయకులు అతనిని బ్రతిమాలి తీసుకొనిపోయారని తెలుస్తున్నది. యీ విషయం తెలిసి బెజవాడనుండి కామ్రేడ్ సుందరయ్య హుటాహుటి నెల్లూరువచ్చాడు. రమణయ్యతో ఘటిచేసి, పూర్వం అతనిపై లోగడపాటులో పడ్డ విచారణజరిపకుండానే శిక్షణాచర్యను తీసుకున్నారని పార్టీ సుర్తించిందని, దాని నిప్పుడు రద్దుచేసి, జిల్లానాయకత్వం రమణయ్యకుఅంటగడతామని, రాజీనామా వుపసంహరించుకోమని సుందరయ్య సాంకీ వేశాడు.

అందుపై గంగా రమణయ్య తాను యిచ్చిన ఆరోపణల రిపోర్టును చర్చించాలనీ, అది సరైనదికాదని సభ్యులభిప్రాయపడితే తాను క్షమాపణకోరడానికి సిద్ధంగా వున్నాననీ, అది రుజువులయితే జిల్లానాయకులు క్షమాపణగోరి, తాము చేసిందంతా తప్పుడు వ్యవహారమని సర్క్యులర్ ద్వారా పార్టీసభ్యులకు తెలియజేయాలని కోరాడట. రమణయ్య పెట్టిన ఆరోపణలన్నీ సరైనవనీ, కాని సర్దుకోనివ్వమని రమణయ్యను బ్రతిమలాడాదని తెలుస్తున్నది. ఫలితమేమైంది వచ్చేవారం ప్రకటిస్తాం.

ఇన్ని తప్పులు చేసినారని అంగీకరిస్తూనే, మరిలా పాతికొట్ట యలమంచా రెడ్డి, బసవారెడ్డి శంకరయ్య,కృష్ణ కామ్రేడ్ రామకోటయ్యగార్లకే సుందరయ్యనాయకత్వం అంటగట్టడాన్నిగురించి కామ్రేడ్స్ మింగలేక కక్కలేక టప్పించుకోవడంలో గుసగుసలు జరుపుతున్నారు.

…రత యస్.వి. నరసింహారావుగారు

ఆంధ్రస్టేట్ ఫుట్ బాల్ సంఘ యాజమాన్యాన, "ఆల్ ఫుట్ బాల్ రెఫరీస్ సంఘం" నండ్రిలో నెలకొల్పబడిందనీ, దీని పర్యాయములు ఫుట్ బాల్ యింకను స్థాపించేసిన మన శ్రీ యస్. వి. నరసింహ B.A.;D.P.E.;B.L. గారిని కార్యదర్శియున్నుకొన్నారని తెలుస్తున్నది.

నరసింహారావు వ్యాయామవిద్యలో 1932 లో డిప్లొమా (D.P.E.) పొందియున్నారు. 19… రెఫరీగా సర్టిఫికేటుపొంది అనేక టోర్నమెంట్సులో రెఫరీగా పనిచేసిమరులుగూడా పొందియున్నారు. కనుక వీరు దీనికంతయో అర్హులు.

కందమూరిరంగం

గత 22 తేది రాత్రిలో వుండగా పుచ్చలపల్లి రమణా రైతు రెండు కన్నులను ఎవరోపొడిచారని తెలుస్తున్నది. పూర్తివివరాలు అందలేదు. ఆ గ్రామంలోని కక్షలే యీ దౌర్జన్యానికి కారణమని తెలుస్తున్నది.

…దనీ, వారి దినపత్రిక సంబంధం వసూలు ఆరేదువేలు వుందనీ అంటున్నారు. ముత్తుగారిని "… కింగ్" అని అనడంకూడ కద్దు. అరెస్టు అనంతరం వారి విడుదలకో కొందరు పెద్దమనుష్యులు జోక్యం చేసుకున్నారని, కాని నవాల్ పేట పోలీ లొంగలేదని తెలుస్తున్నది. మెహబూబ్, రమణారెడ్డి గార్ల నిజాయితీ, కార్యదక్షత ప్రశంసనీయం.

…ఖాదీ సమా…లను యెన్ను… నెల్లూరు… బడిందనీ, …దామవరపు …న్నారనీ, …అందులో 4 గంటలకు …టివ్ బ్యాంకు

…పారి …యం

…రామారెడ్డి …గారు రు 320 …వస్త్రములు) …యం ఇచ్చు …న్నామనిరి. …నం చేసిరి.

…గారు రు 116 …లూరు) …ప్పదయు… 60 అడు… 30 అడుగుల …కనకమ్మ …రాలు

…రల్ ఖాదీ …చంద్రారెడ్డి

…కింగ్' …ఆ సేవ్యక్… …వ్యాపార… 5-8-0 …సంఘ్యపై తనకు …ల్లి అడుగగా,

…రెస్టు…

అటుపిమ్మట … 3.30 …వ్యాపార… …మా రేపి… …ఏ. పి. పి. …జాయిరాపై … వ్యాపారు…

ఏ మీస్ర
నెల్ల కొరతగడులకు
భృంగామలక తైలం
*
పిత్తవాతము - రక్తవాతము
కిళ్ళనొప్పులు మిస్సగు
వాతవ్యాధులకు
క్షీరబల
*
శ్రమ - నిద్రాభంగం
శరీరశ్రమ - మనోదౌర్బల్యములకు
మహాత్రిఫలాది తైలం
★ ★ ★
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్పాగ్రహము,
నెల్లూరు.

నపుంసకతైలం
ఉపయోగించిన ఎడల
ధర రు. 5
ఎవ్వరికైనా
ఎడల
1 సీసా రు. 10 ఉ వి. పా. ఉ. 1-4-0 ఉ
పారిశ్రామిక రు. 1-4-0 ఉంటుంది. మిగిలిన
వ్యవహారములకు ఉత్తరమునకు ఉ. 25 ఉ.
డాక్టర్ ఎత్తుల నుబ్బు (Z N.)
మంచిర్యాల - హైదరాబాద్-2.

నారసింహ లేహ్యం

ఐశ్వర్యంతో చేరింది. మేహ
ము, నిద్రాక్షి నిస్సత్తువ,
కృశత్వం, అతిమూత్రమును
హరించి బలమును వీర్య
వృద్ధిని కలిగించును.
20 గుళికలకు రు. 1-4-0 ఉ. పోస్టేజి
రు. 0-15-0 ఉ. మాత్రమునకు చిరం.
వి. శ్రీ. ఏ. అండ్ కో.,
ఆయుర్వేదవైద్యులు - పెరిదేవి - కృష్ణాజిల్లా

వార్తలు

★ పార్లపల్లె బస్ ప్రయాణీకుల ఇబ్బందులు
★ రైలు క్రింద కురిచేడు విద్యార్థి దుర్మరణం
★ ఇసుకపాళెంలో శ్రీ తుమ్మల వర్ధంతి

పార్లపల్లి బస్ ప్రయాణీకుల ఇబ్బందులు

పార్లపల్లి-దుగ్గిరాల మధ్య బస్సులు ప్రారంభించి నెలలు గడిచాయి. ఆ సమయంలో ప్రయాణీకులకు ఎన్నో ఇబ్బందులు కలిగాయి. ఆ ఇబ్బందులలో ముఖ్యమైనవి 15 నిమిషాలకొకటి బస్సులు నడపవలసిన ఏర్పాటు ఉండగా, ఒక్కొక్క బస్సు రెండు మూడు గంటలకొకటి మాత్రమే నడపడం, ప్రయాణీకులు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా ఒక బస్సు మాత్రమే ఉండడం. దీనితో ఎంతో ప్రయాణీకులు ఆ పట్టణాలలో చేసుకునే వ్యాపారం విషయంలో నిర్ణీతమైన కాలంలో వెళ్ళలేకపోవడం, తిరిగి రాలేకపోవడం వల్ల ఆ గ్రామాలవారికి ఎంతో నష్టం కలుగుతూ వుంది. ఈ విషయాలు మేము ప్రకటించినా, ఆ బస్సు యజమానులకు తెలియజేసినా, ఏ ప్రయోజనమూ కలుగలేదు. ఇటీవల ప్రయాణీకులు ఎక్కువగా ఉన్నప్పుడు ఒక బస్సు ఎక్కువగా నడపడానికి ఏర్పాటు చేయడం, ఆ బస్సు ప్రయాణీకులు లేనప్పుడు తిరిగి వెనక్కు రప్పించడం వంటి ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. ఈ ఏర్పాటు ఎంతవరకు ఫలిస్తుందో చూడవలసి ఉంది. ఈ ఏర్పాటు ఫలించకపోతే ప్రయాణీకులు మరింత ఇబ్బందులకు గురి అవుతారు. ఈ విషయమై ఆర్. టి. ఏ. గారు దృష్టించి, సత్వర కర్తవ్య నిర్వహణకు ఉపక్రమించాలని ఆశిస్తాము.

— ఒక ప్రయాణీకుడు

* *

అనుమానముద్రం పంచాయితీ

ఇటీవల ఎన్నుకోబడిన కారణంగా పులిమనుమాలకు తన పదవీకాలాన్ని 20 తేదీ వరకు పొడిగించుకొని పంచాయితీ అధ్యక్షుడు పాపిరెడ్డిగారు తెలియజేస్తున్నారు. పన్నులు వసూలు చేయుటలేదనే కారణం చేతనే, యిక కట్టేదెవరయ్యా?

* * *

అమరజీవి వర్ధంతి

బసినేనిపల్లె

15 తేదీ అమరజీవి పొట్టి శ్రీరాములుగారి వర్ధంతి వైభవంగా జరుపబడింది. ప్రాతఃకాలమున శ్రీరాములుగారి చిత్రపటాన్ని పుష్పమాలంకృతం చారు. పిల్లలకు మిఠాయి పంచబడింది. సాయంకాలం శాలూకా పరిషత్ అధ్యక్షులు కార్యకర్తలు పోకల పెదవీరారెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. చిన్న బాలయ్య శెట్టిగారు వాగ్ధాటితో, శ్రీయుతులు వి. వీరారెడ్డి, వి. సుబ్రహ్మణ్యంగారులు శ్రీరాములుగారి జీవిత విశేషాలను, వారి కార్యదీక్షను, త్యాగాన్ని వర్ణించిన్తూ ప్రసంగించారు.

—వి. వి.

పరిచేడు

[illegible] అధ్యక్షతన [illegible] ఉంది. మద్యనిషేధాన్ని అక్షరాలా అమలు పరచాలని శ్రీ కంగారాల రామయ్య, అంబేద్కర్ విద్యాసాగర్, మూతా [illegible] ఉపన్యసించగా, రాష్ట్రాని మద్యపాన్ని గురించి ప్రసంగించారు. శ్రీరాములుగారి

బొడ్డువారిపాలెం టెలిగ్రాములు

[illegible] చిత్రపటం ఆవిష్కరించబడింది. వక్తలు వారి పాఠశాలకు [illegible] గారి నామములు శాశ్వతంగా నిలిచిపోవునట్లు [illegible] చేయాలని కోరారు. —వి. వి.

* * *

కురిచేడు విద్యార్థి దుర్మరణం

17 తేదీ సాయంత్రం 11.30 లకు రైలు క్రింద పడ్డ విద్యార్థి పేరు వాలూరి [illegible] అని 19 వ తేదీ ఉదయం పత్రికలు చూడగానే తెలిసింది. [illegible] ఉంటుందని భావించలేదు.

* *

[illegible] 19 తేదీ [illegible] విద్యార్థి [illegible] ఆ విద్యార్థి [illegible] ఆకస్మిక, అకాలమరణానికి [illegible] కారణం. [illegible] తాతగారి [illegible] ఆ విద్యార్థి [illegible] ఆ విద్యార్థి [illegible] ఆ విద్యార్థ

★ మనదేశం ★

(3 పేజీ కొనవ)

త్వం నిర్ణయించడం, భూస్వామి కేవలం మక్తాలు వసూలు చేసుకోవడానికి భావించడ మౌతున్నదేగాని, అతనికి భూస్వామ్యం వుండ కూడదని ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమైన విషయం. కౌలుదార్లకు భూమిని ఐదుసంవత్సరాలు సాగుచేసే హక్కు ఇవ్వడం సబబు. కాని భూమి స్వంత సేద్యం చేసుకోదల్చిస్తే, రెండు వత్సరాల వ్యవధి యివ్వవలసియుంటుంది. కౌలుదార్లు భూమిని మరమ్మత్తు చేయడంలో, భూసారాన్ని తగ్గకుండా సంరక్షించడంలో కౌలుదార్లు తగినచర్యలు తీసుకుంటున్నారో లేదో ప్రభుత్వం శ్రద్ధవహిస్తూ, లేనియెడ కౌలుదార్లను ఒక ఏడాది వ్యవధినిచ్చి భూమినుండి వారిని తొలగించుటకు బిల్లులో కట్టుదిట్టాలు చేయవలసియుంటుంది. భూస్వాములు, కౌలుదార్లు పరస్పరవిశ్వాసంతో వ్యవహరించుటకు అనుగుణ్యంగా కౌలుదార్లబిల్లులో అవసరమైన మార్పులు చేయడం అత్యంతావశ్యకం.

పోర్చుగల్ పిరా

దాద్రా, నగరహవేలీలను హస్తగతం చేసుకోవడం అన్యాయమని అంతర్జాతీయ న్యాయస్థానానికి పోర్చుగల్ పిర్యాదు చేసిందన్న ఎవరికి ఆశ్చర్యం కలిగించడంలేదు. పోర్చుగల్ పిర్యాదులో పేర్కొనబడిన దనగర్ హవేలీల ప్రజలు గతఏడాదిలలో ఐదుశకేములు అధికారాన్ని తెంచి స్వతంత్రపంచాయితీల నేర్పాటు ఇండియా ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాస ప్రకటించడం, లోకానికంతకు వెల్లడైనదే. పైప్రాంతాలను తిరిగి తాను ఆక్రమించుకోవ డానికి అక్కడికి తన సైన్యాలు పంపడానికి పోర్చుగల్ హక్కులను యిండియా భగ్నపరచిందనీ, అంతర్జాతీయ సూత్రాలకు ఇది విరుద్ధమనీ పైపోర్చుగల్ చేసిన పిర్యాదు. పరాన్నభుక్కులైన పోర్చుగీసువారి యొను వదలిపోవలసియుండగా వారి పెనతను తొలగించుకొన్న ప్రజలపై గల అధికారాలను ఇండియాగాని సైనికుల రాకపోకలకు ఇండియాలో కల్పించాలనడం ఎంత వైపరీత్యం! పరాధీన ప్రజలపై తనహక్కులను మని న్యాయస్థానానికెక్కిన మొదటి ప్రపంచంలో పోర్చుగల్ కే దక్కిన విశేషం కదా! వలస రాజ్యాధిపత్యానికై కోర్టులకెక్కడం ఇంతవరకు కావున వలస రాజ్యాధికారాన్ని అంతరించిన హక్కుల రక్షణవిషయంలో అంతర్జాతీయ న్యాయస్థానం ఎట్టితీర్పు చేసిమాడాలెమరి. పోర్చుగల్ ఇండియాకు సంకటం కలుగగలదని నక్కరలేదు. ఆందోళనకు ఆవకాశమేలేదు. వలసవిధానం వినాశనాన్ని ప్రపంచ న్యాయస్థానం ప్రపంచం స్పష్టంగా చూడడానికి చక్కని అవకాశం కాగలదు.

పెద్ద రాష్ట్రాలు

రాజ్యసభలో ఫజల్ ఆలీ కమిషన్ జరిగినచర్చలో ప్రధాని నెహ్రూ రాష్ట్రపతి పున్నిర్మాణ సంఘంలో తన అభిప్రాయం విన్నాడానికి అనుకూలంగాపున్నా నివేదిక వెలువడినతర్వాత పై...

గురించి తీవ్రంగా యోచించవలసొలసి, పెద్ద రాష్ట్రాల స్థాపనకు తాను ముఖ్యులుగా మారడం జరిగిందన్నారు. ఇదెంతో హర్షించదగిన విషయం. ఇది నెహ్రూ నిష్పాక్షిక పరిశీలనకు గొప్పనిదర్శనం. ఈ సూచన పార్లమెంటుసభ్యుల హర్షామోదం పొందడం శుభసూచకం. భారత సమైక్యతే, ఆర్థికాభ్యుదయాల దృష్టిలో పెద్దరాష్ట్రాల ఏర్పాటు ఎంతైనా హర్షించతగింది. ప్రణాళికల సక్రమ నిర్వహణకు పెద్దరాష్ట్రాలు తోడ్పడినంతగా చిన్నరాష్ట్రాలు వుపకరించవు. నదీలోయ ప్రాజెక్టులు (ఉదాహరణకు - నాగార్జునసాగరం, భక్రా - నంగల్, దామోదరలోయ ప్రాజెక్టులు) సాధారణంగా రెండుమూడు రాష్ట్రాలకు సంబంధించివుండడంచేత, ప్రాజెక్టుల నిర్వహణకు పెద్దరాష్ట్రాల ఏర్పాటే సముచితం. కేంద్రం ఎంతగా సహాయపడినా చిన్నరాష్ట్రాలు సర్వతోభివృద్ధి పొందడం సాధ్యం కాకున్నది. నేటి పరిస్థితులలో పెద్ద రాష్ట్రాలు త్వరగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలుగలవు. చిన్న రాష్ట్రాలలోకంటె పెద్దరాష్ట్రాలలోనే ఆర్థికవిధానాల సమస్వయం చాలా సులభంకాగలదు. ప్రధాని నెహ్రూ చెప్పినట్లు మైనారిటీ ప్రజల హక్కులు చిన్న రాష్ట్రాలలోకంటె పెద్ద రాష్ట్రాలలోనే సురక్షితంగా వుండగలవు. దేశక్షేమందృష్ట్యా భారత సమైక్యతకు, ఆర్థిక సాంఘికాభివృద్ధికి, సముపార్జించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోడానికి సువిశాల రాష్ట్రాలను స్థాపించడమే సమంజసం.

ప్రజాసోషలిస్టుపార్టీ కొత్తవిధానం

ఈ నెల 27 తేదినుండి గయలో జరుగుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ ప్రకటించిన నూతనవిధాన ప్రకటన పరిశీలించదగివుంది. కాంగ్రెసు, కమ్యూనిస్టు, మతతత్వపార్టీలతో నేటితోనూ ఎన్నికల ఒడంబడికలు చేసుకోబోమని, జాతీయ విపత్కరపరిస్థితి ఏర్పడితే కేంద్రంలో మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి సిద్ధమని ప్రకటించడంవరకు, ఆ పార్టీ క్షేమందృష్ట్యా కొత్తపాలసీ సముచితంగా వుంది. పశ్చిమరాజ్యాల, సోవియట్ కూటములతో దూరంగావుండదలచే దేశాలతో, సోషలిస్టు శక్తులతోకూడిన తృతీయశక్తి అవసరమని, కొమింఫారాన్ని రద్దుచేయాలని ప్రకటించడం, సోవియట్ రష్యాలో మార్క్సిజం పరిపాలనా సోషలిజంగాను, శ్రామిక విప్లవం యాజమాన్య విప్లవంగా, శ్రామిక నియంతృత్వం కమ్యూనిస్టుపార్టీ నియంతృత్వంగాను మార్చివేయబడుతోందనియు, అంతర్జాతీయ సోషలిజం సోవియట్ రాజనీతికి, దాని విస్తరణ వాంఛకు సాధనంగా ఉపయోగించ బడుతోందని చేసిన ఆరోపణకూడ సమంజసంగావుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక మార్పులసాధనకు హింసాత్మక తిరుగుబాటు పనికిరాదని ప్రజాసోషలిస్టులు విశ్వసించడం ముదావహమైనవిషయం. కాని ఆర్థిక సాంఘికరంగాలలో, ముఖ్యంగా భూసంస్కరణల విషయంలో ప్రజాసోషలిస్టుపార్టీ విధానానికి, కాంగ్రెసు విధానానికి ఎక్కువ భేదం కనుపించడంలేదు. సోషలిస్టు డెమోక్రసీయే కాంగ్రెసు లక్ష్యంగాకూడా వుంటున్నది. ఆర్థికరంగంలో నెమ్మదిగా వికేంద్రీకరణమునే కాంగ్రెసు ప్రోత్సహిస్తున్నది. దేశీయ ఆర్థికవిధానంలో ప్రజాసోషలిస్టులకు చక్కని సునిశితమైన ఆలోచనలు లేవనే చెప్పవలసియుంది. కాంగ్రెసు పార్టీ విధానాలను ప్రతిఘటించడమే మన ప్రజాసోషలిస్టులు తమ చారిత్రక కర్తవ్యంగా పెట్టుకోవడం విచారకరమైన విషయం.

వార్తలు

(3 పేజీ కొరవ)

సంపాదకుడు సూచించాడు. బొంబాయికి ఢిల్లీ ప్రతిపత్తినిచ్చి ప్రత్యేకంగా వుంచాలని రంగాగారు రాజ్యసభలో చెప్పారు.

*   *   *

ఇండియాకు 60 లక్షల విలువచేసే వ్యవసాయసామగ్రి రష్యా వుచితంగానిస్తుందట.

*   *   *

ఒక సంవత్సరం ప్రీ యూనివర్సిటీకోర్సు, మూడేళ్ళ డిగ్రీకోర్సును తన అనుబంధ కళాశాలలలో ప్రవేశపెట్టుటకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎకడమిక్ కౌన్సిల్ తీర్మానించింది. 1956-57 లో ప్రీ యూనివర్సిటీ కోర్సు ప్రారంభించబడుతుంది; తర్వాత సంవత్సరం మూడేళ్ళ డిగ్రీకోర్సు ప్రవేశపెట్టబడుతుంది. అంటే వచ్చే సంవత్సరంనుండి యింటర్మీడియట్ జూనియర్‌లో విద్యార్థులు చేర్చుకోబడరన్నమాట.

ఈ కోర్సులు ప్రవేశపెట్టుటకు ఆంధ్ర విశ్వవిద్యాలయం యిదివరకే తీర్మానించింది.

*   *   *

తమ భారతదేశపర్యటన చిహ్నంగా సోవియట్ నాయకులు ప్రధాని నెహ్రూకు ఒక విమానాన్ని బహూకరించారు. పండిట్జీ దీనికి 'మేఘదూత్' అని నామకరణంచేశారు.

*   *   *

రాష్ట్రాల పునర్విభజనసంఘ నివేదికపై పార్లమెంటులో 50 గంటలసేపు చర్చజరిగింది. అందులో 124 మందిసభ్యులు పాల్గొన్నారు. రాజ్యసభలో 41 గంటలు చర్చజరుగగా, 115 మంది పాల్గొన్నారు. అంటే ఒక పార్లమెంటుసభ్యుడు సగానికి 24 నిముషాలు, రాజ్యసభ సభ్యుడు 21 నిముషాలు తీసుకొన్నారన్నమాట. ఇంతతక్కువ వ్యవధిలో యింత ఎక్కువమంది అంత హుందాగా చర్చసాగించడం అపూర్వమన్నారు మంత్రులు.

*   *   *

ఇనాముల సవరణబిల్లు సెలక్టుకమిటీ సమావేశాలు జనవరి 6 తేది తిరుపతిలోను, 8 తేది విజయవాడలోనూకూడా జరుగుతవి.

పంచాంగం

మకరసంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాల నిర్ణయము.

1956 జనవరి 14 తేది సూర్యాస్తమయానంతర 8 నిమిషములకు రవి మకర ప్రవేశమగును గాన యీరోజు తర్పణదానములకు అర్హతలేదు.

15-1-56 తేది ఆదివారం సూర్యోదయం మొదలు, మధ్యాహ్నం 12 గంటలవరకు ఉత్తరాయణ పుణ్యకాలము, సూర్యుడు ఉదయించిన మొదలుకొని పగలు 12 గంటలవరకు తర్పణదానములు చేయవలసినది.

డిశంబరు తిథులు

31 శని	విదియ	రా 2-24 గం. వ.

జనవరి తిథులు

1 ఆది	చవితి	రా 12-29 గం. వ.
2 సోమ	పంచమి	రా 10-58 గం. వ.
3 మంగళ	షష్ఠి	రా 9-54 గం. వ.
4 బుధ	సప్తమి	రా 9-16 గం. వ.
5 గురు	అష్టమి	రా 9-11 గం. వ.
6 శుక్ర	నవమి	రా 9-35 గం. వ.

—పిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
S. C. No. 695 of 55

కదిరి వెంకటరామానుజయ్య —వాది.

గొరిశెట్టి నరసయ్య, గొరిశెట్టి నగసయ్య తండ్రి యర్రయ్య ఆ కేసువారు —ప్రతివాదులు.

యీ నెంబర్ను వాది ప్రానోటుమూలక దావా దాఖలు చేసినందుకు పబ్లికేషన్ నిమిత్తం తే 2-1-56 దికి వాయిదా వేసినారు. సీకేమయిన ఆక్షేపణలున్నయెడల వాయిదాలోజు పగలు 11 గంటలకు పై కోర్టులోమాట తెలుపుకోవలయును.

—పి. వెంకయ్యనాయుడు, అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 785/55. O. S. No. 603/54.

ఏనుగ సర్వతమ్మ ... —పిటిషనర్

అనసూరు వెంకట్ర | మణయ్య నాయుడు } —రెస్పాండెంటు

యీ నెంబర్ను డిక్రీదారకీగా రెస్పాండెంటు తాలూకు స్థిరాస్థిని కోర్టువద్ద 30-1-56 తేదిన యేలం వేయబడును.

నెల్లూరు తాలూకా యిండుకూరుపేట గ్రామంలోని (1) 28 పట్టానెంబరు కోరు మాగాణి సర్వే నెం. 1096. A యు 1.30 ట్లు, సర్వే నెం. 942 యు 2.92 ట్లు, సర్వే నెం. 941 యు 2.76 ట్లు, సర్వే నెం 934 యు 2.36 ట్లు, సర్వే నెం 927 యు 3.28 ట్లు, సర్వే నెం. 1020 A యు 2.70 ట్లు కల్లు యు 15.32 ట్ల లో రెస్పాండెంటు సగభాగం నెల్లూరు సబ్ కోర్టుకు రూ 4479-7-0 లకు యిచ్చియున్న రిజిస్టర్ భాంధకములో బడి ఆరంభిపాట రూ 10,000/-లు. (2) సర్వే నెం 928 యు 3.20 ట్ల లోని యు 1.50 ట్లలో రెస్పాండెంటు సగభాగం. ఆరంభిపాట రు 1500/-లు.

—మేనకూరు మోహనరామరెడ్డి - పి॥ వకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 184 of 55
O. S. No. 357 of 51

పంట వెంకరెడ్డి —వాది.

2. కాకుమాని వెంకయ్యశెట్టి —ప్రతివాది

యీ క్రింద వివరించిన షెడ్యూలుదాఖలా 2 వ ప్రతివాదితాలూకు స్థిరాస్తిని 9-1-56 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద యేలం వేయబడును.

(1) నెల్లూరు రి॥ డి॥ యిలాకా ముత్తుకూరు సబ్ రిజిష్టరులో చేరిన నెల్లూరుతాలూకా ఆనికేపల్లి గ్రామనత్తంలో 2 వ ప్రతివాది తాలూకు పూరియిండ్లకు హద్దులు [తూ] యేడాల యానాదిశెట్టి యిల్లు ఖాళీస్థలం [ద] వుడతా రమణయ్య ఖాళీస్థలం [ప] రాజవీధి [వు] రాజవీధి. యీ హద్దులలోని 2 దూలములపట్టు పూరియింట్లు 2 న్ను, 1 దూలముపట్టు వంటయిల్లు 1 యింటిముందర పంచలున్ను, ఖాళీస్థలం సుమారు 7 అంకణములున్ను సర్కారుపాట రు. 8000/-.

(2) డిటో గ్రామనత్తంలో 2వ ప్రతివాది తాలూకు 2 వ ప్రతివాది ఏరు ఖాదర్ సాహెబ్ కొమారుడు మస్తాన్ సాహెబ్ వద్ద విక్రయించుకున్న ఖాళీస్థలం వగైరాలకు హద్దులు: [తూ] రాజవీధి [ద] రాజవీధి [ప] షేకు చినగీసాహెబ్ కుమారుడు మస్తాన్ సాహెబ్ వగైరాల యింటికిపోయే దారి యిల్లు [వు] కాశీ పెంచయ్య స్థలం కొంతవరకు వరికల సుబ్బయ్య వగైరాల స్థలం కొంతవరకు యీ హద్దులలోని 3 అంకణముల పూరియిల్లు, యీ యింటికి పశ్చిమం తూర్పు పడమరవుండే ఖాళీస్థలం సుమారు 1½ అంకణములున్ను సర్కారుపాట రు 400/-

—పి. ముత్యాలరాజు, ప్లీడరు.

రాజకీయబాధితుల భూసమస్య

(మొదటిపేజీకొరవ)

నారీగారు చేసులమీదుగా తక్షణం పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు.

చంద్రమౌళిగారు వుపన్యసిస్తూ, కొందరు వెలిబుచ్చినట్లు యీ సమస్య రాజకీయ బాధితులను పురితాడుగా పరిణమించిందని, యిది వారు బాధపడడానికే ఏర్పడ్డ వ్యవహారంగా రూపొందిందని వెలిబుచ్చారు. కాంగ్రెసు వాదులెవ్వరూ భూములు కోరలేదని, ప్రభుత్వమే యిస్తామన్నదని, పలుకుబడిగలవారు, డబ్బున్నవారు భూములు ముందు సంపాదించుకున్న విషయం వాస్తవమని చంద్రమౌళిగారు అంగీకరించారు.

రాజకీయ బాధితులకు భూములు మంజూరు చేయడంలో మంత్రివర్గంలో రెండు అభిప్రాయాలంటూ లేవని పలుపార్లు స్పష్టం చేస్తూ తాము అధికారానికి వచ్చినతర్వాత దీనిని త్వరగా పరిష్కరించివేస్తే హాయిగా వుంటుం దనుకున్నామని, తాము అనుకున్న తర్వాత మూడు మాసాలలోగా యిది పరిష్కారమై పోయివుంటే చిక్కులుండేవికావని, పరిష్కారం కాకపోబట్టే ప్రాజెక్టుల వ్యవహారం వచ్చి, దీనికి అడ్డంకి ఏర్పడిందని చంద్రమౌళిగారన్నారు. భూములకు ఖరీదు వేయడంలో మార్కెట్ రేటు నిర్ణయించాలనేది ప్రభుత్వ విధానంగాదని, ప్రాజెక్టుల క్రిందవచ్చే భూములమీద కొంత డబ్బురావాలనేదే ప్రభుత్వ అభిప్రాయమని, గివర్నరు కాలంలో కేంద్రంతో ఒక విషయంలో ఒక అంగీకారం కుదిరినందువల్ల, కొంత నామకార్థపు ఖరీదు చెల్లించకుండా తప్పదని మంత్రిగారు స్పష్టంగా చెప్పారు.

నందికొండ ప్రాజెక్టుకు సంబంధించి కాలువలఏర్పాటు ముందుజరిగిందని, దాని తర్వాత మార్పులొస్తున్నవని, ఆ కాలువలు ఎట్లపోతయ్యో ఖచ్చితంగా తెలియదని, దీనివల్ల అడ్డంకి ఏర్పడుతున్నదని అన్నారు. మంత్రివర్గంలో యీ విషయంలో అభిప్రాయభేదం లేకపోయినా, కొన్ని ఆటంకాలు ఏర్పడుతున్నవని, అవి కమ్యూనిస్టులులాంటివారు చేస్తున్నవికావని అంటూ, ఆ ఆటంకాల స్వరూపాన్ని మంత్రిగారుబయట పెట్టలేదు.

"ఈ సమస్య మీ సమస్యగాదు. నా సమస్య. మీతోపాటు నేను బాధితుణ్ణే. ఇది ప్రస్తుతం ఆర్థికానికి సంబంధించిన సమస్యగాదు. పరువు ప్రతిష్టలకు, మర్యాదకు సంబంధించిన సమస్య. రాజకీయ బాధితులకు భూములివ్వడంలాంటి చిన్నపనిగూడా చేయలేకుండా కాంగ్రెస్ మంత్రిగా వుండడం అనవసరం అని భావిస్తున్నాను" అని చంద్రమౌళిగారు ఆవేదన వెలిబుచ్చారు.

ఈ సమస్యనుగూర్చి మొన్న మంత్రివర్గ సమావేశంలో చర్చించామని, తిరుగా 4 తేది సమావేశమౌతున్నామని, అందులో ఒకనిర్ణయం చేయగలమని మంత్రిగారు ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ తరఫున యీ విషయంలో చర్చలు జరుపుటకు ఒకరిద్దరిని 3 తేది కర్నూలు రావలసిందిగా కోరారు. వ్యక్తిగతంగా చెప్పుకున్న విషయాలను ప్రస్తావించి, నందికొండ అడ్డంరాని కేసులవిషయంలో కలెక్టరుగారిని కలుసుకుంటే వారు సత్వరం పరిష్కరించగలరని, వారు యీ విషయంలో చాల సహాయంగావున్నారని, పరిపాలనకు సంబంధించి అడ్డంకి కేమైనావస్తే ఎవరైనను మన్నా వాటినంతా పెట్టివేసి [illegible] వృత్తులు వేయుటకు సిద్ధంగావున్నానని చంద్ర

మౌళిగారు హృదయపూర్వకంగా చెప్పారు.

జనవరి ఆఖరులోగా యీ సమస్యను పరిష్కారం చేస్తామని, అప్పటివరకు కొంత ఓపికపట్టమని విజ్ఞప్తిచేశారు.

— మా. వి.

గూడూరులో మైకానైట్ పరిశ్రమ

[2వ పేజీ కొరవ]

ప్రభుత్వం చేయవలసిన చివరిసహాయం — వ్యాపారస్తులతో కలిపి ప్రభుత్వం నెలకొల్పబోవు మైకాఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ (Mica Export Promotion Council) మనదేశంలోగాని, విదేశాలలోగాని మైకా పదార్థాలను వుపయోగించు ఎలక్ట్రికల్ వుత్పత్తిదారులు, గూడూరులోని మైకానైట్ వుత్పత్తిదారులమధ్య సంధాన సంఘంగా వ్యవహరించునట్లు చేయవలెను. సాంకేతికమైన, లేక ఇతరితరమైన సమాచారాలను పరస్పరం తెలియజేసుకొనుటకు; మైకావస్తువుల వుత్పత్తిలో దానిఅభివృద్ధికి అవసరమైన ఆధునిక సాంకేతిక విషయాలను గూడూరు మైకానైట్ పారిశ్రామికులకు అందించుటకు; ఇతరదేశాలలో వీటికిబదులు తయారుచేయబడువస్తువులు, వాటినుండి వీటికి తగినరక్షణ కల్గించుటలో తగిన చర్యలు గైకొనుటకు; మార్కెట్ రిపోర్టులు వెలువరించుటకు యీ కౌన్సిల్ వుపయోగపడుతుంది. వీటికి సంబంధించి అన్ని సమాచారాలతో, సాంకేతిక వివరాలతో మూడుమాసాలకొకసారి యీ కౌన్సిల్ బులిటిన్లు వెలువరించవచ్చు.

(సశేషం)

శివారెడ్డి పద్యాలు

—///—

నెల్లూరు కమ్యూనిస్టు ఐదవ మహాసభ

జస్టిమిత్రుడొచ్చి బలవంత పెట్టాడు
యడ్డుచెప్పలేక యయ్యొ కమ్యూ
నిస్టుపార్టి సభకు నేనుగూడొచ్చాను
ప్రేక్షకుడుగ, యెంతపిచ్చివాణ్ణి!

అతి పునీతమైన హైమన్యాలు స్వేగ్రొందు
కమ్యునిస్టుపార్టి కాలుమోప
మాస్కాకంపుగొట్టె మైళ్ళపర్యంతమ్ము,
యెందుబోయె ఏ. సి. ఏస్లు గీస్లు?

తెలుసుకోని స్ప్రహూ దిగివచ్చినాడంట
నిన్న నేడు తాను కొన్ని మెట్లు,
దిగెనో లేదో స్ప్రహూ, దిగిపోయి కామ్రేడ్ల
కైపు, నిన్న నేడు కాస్త కాస్త.

యుద్ధ శిబిరమంట యూరప్పదేశాలు,
శాంతి శిబిరమంట చైన, రష్యా;
తల్లక్రిందులాయె తమ్ముళ్ల కామ్రేడ్ల
యంచనాలు, యొజ్జలాంఛనాలు,

ఆ మెరికన్నమాత్ర యాందోళపడతారు,
బ్రిటను పేరుచెప్ప బెదురుతారు,
రష్యటంచె బ్రహ్మరథము పట్టటూరు
సుత్తికొడవలోళ్ల యొత్తులేమొ!

సినిమహాల్లకొకరో, సిరిపంటకొకమ్మొ,
బుజ్జికలకొకరో, వెజ్జి ప్రజలు
కాస్తమూగివారు, కామ్రేడ్ల లెక్కల్లో
కొదవగాదు, ఎల్లలెరిగినదిదెరు.

ఆ మెరికాయెంతో, బ్రిటనంతే, యింతెరవ్య
క్రుశ్చెవ్వారు, సిరిలో మిత్రులవరు,
జస్టునిప్రైవాల మీదనాట పొగబోదు
సుట్టుగుండండి తో కల్లబెట్టకండి.

బహుమానం రు 50 లు

గూడూరుతాలూకా కాతిమ్మసముద్ర గ్రామ వాస్తవ్యుడు వాకాటి రాఘవరెడ్డి నెల్లూరు తాలూకా పాట్టెంపాడు వాస్తవ్యులైన బత్తుల రమణారెడ్డి ఇచ్చువుండినవని నాకేంటికి రు300కు వ్రాసియిచ్చియుండు తే2.1.53కి గల ప్రాంసరినోటును దావా వేయుటకు నెల్లూరికి తెచ్చియుండి నావద్దయుంచుకొనియుండగా యెచ్చటనో పడిపోయినది దీనితోగూడా ఒక పదిరూపాయలనోటు కొన్ని బిల్లులుగూడా పోయినవి. సదరు ప్రాంసరినోటును ఈ క్రిందసహీదయిన నా అడ్రసుకు చేర్చినవారికి పై బహుమానం ఇవ్వబడును. ఇట్లు

రాణాల బుచ్చిబస్తుడు
జానకిరామపేట, గూడూరు.

కావలి డి॥ ము॥ కోర్టులో

I A 1537 of 55.
O. S. No 336 of 55

తనకుగానున్ను 2 ప్రతివాదియొక్క క్రెడిటర్ల అందరి తరఫు Representative గా చేరెళ్ల జాలయ్య —వాది.

1. యిన్నమూరు వెంకయ్య
2. ఆ. వెంచయ్య
3. ఆ. సుబ్బయ్య

—ప్రతివాదులు

వాది ఈ నెంబరు 2 వ ప్రతివాదియొక్క Genaral body of Creditors యొక్క Representative గా యీ దావా వేయుటకు పర్మిషన్ కోరి పిటిషన్ పెట్టినందుకు ఆక్షేపణకుగాను కోర్టువారు తే 5.1.56 దివాయిదా వేసినారు, కాబట్టి సదరు వాయిదా రోజు వుదయం 10 గంటలకు ప్రతివాదులు గాని, మరి ఎవరుగాని కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపవలెను.

—వి. రామకృష్ణరాజు, అడ్వకేటు.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	6—8—0
అర్ధ సంవత్సరానికి	3—8—0
విడిప్రతి	0—2—0

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపిత : : 1923.
ప్రధానకార్యాలయం- మచిలీపట్టణం

సేవింగ్సుడిపాజిట్లు;

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీల యందును సేవింగ్సుడిపాజిట్లు 31—8—1956 తేదితో గుజప్తుగునట్లు, యీ దిగువ నుదహరించిన [illegible] 3 నుండి 8 మాసముల పరిమితికి తీసుకోబడును.

(1) రు 1,[illegible] లు, ఆపై మొత్తము లకు, నూటికి సం రు 3/- ల చొప్పున.

(2) రు 5,[illegible] లు, ఆపై మొత్తము లకు, నూటికి సం రు 3—4—0 ల చొ॥

(3) రు 10,[illegible] లు, ఆపై మొత్తము లకు, నూటికి సం రు 3—8—0 ల చొ॥

పిలెక్కరామచంద్రమూర్తి,
ఎం. ఏ. ఐ. ఐ. బి.
జ మేనేజరు.

కనిగిరి ము॥ కోర్టులో

O. [illegible]13 of 55
E. P 246 of 55

బొల్లా రామ[illegible] —వాది
కోవి యజ్ఞనా[illegible] —ప్రతివాది.

యీ నెంజప్తు ఆస్తిపై యేలం నోటీసు నివ్వాని వాదిపాట పర్మిషన్ నోటీసుమున్నా తే2—1—56కి వాయిదా వేస్తిరి ప్రతివాది ఆక్షేపణ తెలుపుకొనవలె.—సి. క్రిష్ణరావు—వకీలు

స్థాపిత 20 సంవత్సరాలు

కస- బొల్లి

సమస్త చులకు గ్యారంటీ చికిత్స
సలహా ఉచితము

రెడ్డి కో., (రిజిష్టర్డు)
H. O. —జార్యగోదావరిజిల్లా
బ్రాంచిపీఠి - నెల్లూరు



టో
బహార్
[రిజిష్టర్డు]
పూల నాకర్షించు రాణివంటిది
* *
మత్తుతూ - యెక్కువ కాచాల దూరానికి తాజిమ్ముతూ అనేక పూ ఆకర్షించింది. ఇం రి టు కలువదు.
•••
బిళ్లలు పంపిన పంపబడును

ANGLO INDIAN DRUG & Co.,
285, Jumma Masjid - P. O. BOMBAY-2.
Sole Agents for Andhra State:- Agencies,
P. B. No. 109, VIJAY

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170,Thippara' va